www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
విశ్వంభర
అక్షరం సాక్షిగా..
శనివారం
14-06-2025
సంపుటి : 02 | సంచిక : 39 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్

గాజా సీజ్‌ఫైర్ తీర్మానంపై ఓటింగ్‌కు దూరంగా ఉన్న భారత్

- గైర్హాజరైన 19 దేశాలలో భారత్ కూడా ఉంది
- తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేసిన 12 దేశాలు
- యూఎన్ జనరల్ అసెంబ్లీలో జరిగిన ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన స్పెయిన్

2

జర్నలిస్టు కొమ్మినేనికి ఊరట

- విడుదలకు సుప్రీంకోర్టు ఆదేశాలు
- మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరి


2

హైదరాబాద్‌లో పార్థి గ్యాంగ్

- నలుగురిని అరెస్ట్‌చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు
- వీరంతా మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రకు చెందిన వారిగా గుర్తింపు
- మిగిలిన ముఠా సభ్యుల కోసం గాలిస్తున్నాం: పోలీసులు

2

విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం

ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలి

- ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నాం
- పిల్లలకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు నేర్పించాలి
- ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలి
- విద్యార్థుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి
- గురుకుల పాఠశాల సదుపాయాలు డేస్కాలర్స్‌కు కల్పించే అంశంపై అధ్యయనం చేయాలి
- పిల్లలకు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పించాలి
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు మరో గుడ్ న్యూస్ తెలిపింది. రాష్ట్రంలో భారీగా కొత్త ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్లో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు.

విశ్వంభర, హైదరాబాద్:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని సీఎం స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం వెల్లడించారు. పాఠశాలలు పునః ప్రారంభమైన నేపథ్యంలో ఐసీసీసీలో విద్యా శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో..

మిగతా2లో...

పబ్లిక్ సర్వీస్ కమిషన్లు రాజ్యాంగ విలువలను కాపాడాలి

- అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసే బాధ్యతను నిర్వర్తించాలి
- నీతి, న్యాయం, సామర్థ్యంతో నియామక ప్రక్రియలు జరగాలి
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

2

ఈనెల 23 నుంచి ప్రజల్లోకి వెళ్లండి..

- అమలు చేసిన ప్రతి హామీని వివరించండి
- పార్టీ సంస్థాగత కమిటీలు త్వరితగతిన పూర్తి చేయాలి
- యోగాంధ్ర ప్రభుత్వం కార్యక్రమమైనా.. పార్టీ నేతలూ భాగస్వాములై విజయవంతం చేయాలి
- ఏపీ సీఎం చంద్రబాబు

2

సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం

- దొరవారు చేసిన అప్పులకు అసలు వడ్డీ కలిపి ప్రతి నెల రూ.6500 కోట్లు కడుతున్నాం
- ఇచ్చిన మాట ప్రకారం ధరణిని బంగాళాఖాతంలో వేశాం
- దాని స్థానంలో అద్భుతమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2

గద్దర్ ఫోటో లేకుండా అవార్డుల ఆహ్వాన పత్రిక

- రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, ప్రజల నుండి అసంతృప్తి
- ఈ విషయాన్ని ఖండిస్తూ కల్వకుంట్ల కవిత పోస్ట్
- విమర్శల నేపథ్యంలో.. దిద్దుబాటు చర్యలు

2

కలిసి పనిచేసేందుకు ముందుకురావాలి

- 25 దేశాల ప్రతినిధులు ఒకే వేదిక పైకి రావడం శుభపరిణామం
- ఇది ఒక సదస్సుగా మిగిలిపోకూడదు
- వివిధ దేశాల మధ్య సంస్కృతి, వ్యూహాలు, టెక్నాలజీ బదలాయింపునకు వారధిగా నిలవాలి
- తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు తెలపండి
- గ్లోబల్ లీడర్స్ సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానం

2

ఈనెల 16న విచారణకు రావాలి

- మాజీ మంత్రి కేటీఆర్‌కు మరోసారి ఏసీబీ నోటీసులు
- బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరవుతా
- పాలన చేతకాక ప్రజల దృష్టి మళ్లించే యత్నం ఇది
- సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసురుతున్నా...
- ఇద్దరం ఏసీబీ విచారణ ఎదుర్కొంటున్నాం
- లై డిటెక్టర్ పరీక్షలకు నేను సిద్ధం.. సీఎం సిద్ధమా?
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్

2

రిజిస్ట్రేషన్ మార్కెట్ ధరల పెంపు..!

- కసరత్తు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం
- ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలోని స్థిరాస్తి లావాదేవీలపై పెంచాలని యోచన

2



జూలైలో సర్పంచ్ ఎన్నికలు

- నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుంది
- ఈ ఎన్నికల్లో అన్ని జీపీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి
- పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలి
- కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మంత్రి సీతక్క

2